# ఆధునిక నీతి కథలు



పొల్లూరు నాగేశ్వరరావు

ఐశ్వర్యలక్ష్మి అనుగ్రహించాలేగానీ ఒక వ్యక్తి ఆకస్మికంగా ధనవంతుడు కావడానికి అరవైఆరు మార్గాలున్నాయి. వాటిలో ఏ మార్గం అనుసరించాడోగానీ కోటేశ్వర్రావు తొమ్మిదేళ్లలో మూడు మూళ్ల తొమ్మిది అన్నట్టు తొంభైలక్షల రూపాయలు సంపాయించాడు. అతను హైదరాబాద్ వచ్చినప్పుడు కట్టుగుడ్డలతో పాటు మూడొందల రూపాయల రొక్కంతో వచ్చి, ఒక లాడ్జిలో మూడు రూపాయలకు మడతమంచం అద్దెకు తీసుకొని, దానిపై పడుకొని, సీలింగ్ ఫ్యాన్‌కేసి అదేపనిగా చూస్తూ ముప్పైఆరు గంటలు ఆలోచించాడు— డబ్బు సంపాదించే సులభమైన మార్గం కోసం. స్థలాలు, ఇళ్లు కొనడం అమ్మడం; కాంట్రాక్టులు చేయడం; బ్రోకర్‌గా వ్యవహరించడం; లాటరీ టిక్కెట్లు కొని అదృష్టాన్ని పరీక్షించుకోవడం; పాన్‌షాప్‌తో వ్యాపారం ప్రారంభించి, త్రీ స్టార్ హోటల్‌ను మేనేజ్‌చేయడం; పేకాట, రేసులు మొదలైన జూదాల్లోకి 'ధైర్యే సాహసే లక్ష్మి'గా దూకడం— ఇలా ఎన్నో మార్గాలు ఆలోచించాడు. కాని దేనికైనా పెట్టుబడి, పలుకుబడి కావాలి. అవి రెండు తన దగ్గర లోపించాయని నిప్పుమీద నీటిచుక్క పడ్డట్టుగా నీరసించిపోయాడు కోటేశ్వర్రావు.

అదేరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు మూడు రూపాయిలిచ్చి ఫుల్‌గా భోంచేద్దామా, తొంభై పైసలతో డబుల్‌రోటీ, టీతో కడుపు సరిపెట్టుకుందామా అని ఆలోచిస్తూ, మడతమంచంపైనుంచి లేచేసరికి— ఎదురుగ్గా గుండ్రటి స్తంభం పక్కన ఓ రేసుపుస్తకం కనబడింది. ఎవరిదో మర్చిపోయి నట్టున్నారు. గబుక్కున ఆ పుస్తకం తీసుకున్నాడు. అతనికి గుర్రప్పందాల అనుభవమూ,

# మీ చిగుళ్లను దృఢంగా వుంచుకోండి
# మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సునివ్వండి.



## కేవలం ఫోర్‌హేన్స్‌లో మాత్రమే చిగుళ్లను దృఢపర్చగల ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్ కలదు.

దీని అద్వితీయమైన రుచియే దీని ప్రభావానికి ఋజువు

ఫోర్‌హేన్స్‌లోని ఆస్ట్రింజంట్ చిగుళ్ళకు విశిష్టమైన రక్షణనిస్తుంది ఈ ఆస్ట్రింజంట్ వాపును అరికట్టి బలహీనమైన మరియు మెత్తబడిన చిగుళ్లను సంకోచింపజేసి వాటిని ఆరోగ్యంగా వుంచుతుంది మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సు మరియు దృఢమైన ఆధారాన్ని ఆరోగ్యమైన చిగుళ్లే ఇవ్వగలవు ఆరోగ్యమైన పళ్లకు కూడా కావాలి దృఢమైన చిగుళ్ల ఆధారం అందుకే మీకు కావాలి ఫోర్‌హేన్స్ ఆస్ట్రింజంట్ కలిగిన అద్వితీయమైన టూత్‌పేస్టు




## ఫోర్‌హేన్స్‌ను విశ్వసించండి.

ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు

288 F 172 TEL

విజ్ఞానమూ అంతగా లేవు. అయితే అతని మటుకు ఆకాశమంత వుంది. ఆ పుస్తకం అట్ట రెండో భాగాన తొంభై రూపాయల జాక్‌పాట్ కాంబినేషన్ వేసివుంది. ఆ కాంబినేషన్‌లో మూడూ, ఆరూ, మూడూ, ఆరూ, మూడు నంబర్లున్నాయి. ఆ నంబర్ల పై మోజు పుట్టింది. వెంటనే మలక్‌పేట రేసుకోర్సుకు వెళ్లాడు. ఆ కాంబినేషన్‌తో జాక్‌పాట్ కొన్నాడు. అదృష్టం అందిపుచ్చుకున్నట్టుగా జాక్‌పాట్ సింగిల్‌గా వచ్చింది. అందులో మూడులక్షల ముప్ఫైఆరువేల మూడొందల ముప్ఫైమూడు రూపాయలొచ్చాయి.

కోటేశ్వర్రావు అదృష్టం కోటికి పడగలెత్తింది.

తర్వాత అతను రేసు జోలికి పోలేదు.

జాక్‌పాట్‌లో గెల్చిన మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి, పలుకుబడిని పెంచుకొని, తొమ్మిదేళ్లలో రకరకాల వ్యాపారాలు చేసి కోటికి పదిలక్షలు కొరతగా సంపాయించాడు. ఆ పదిలక్షలూ సంపాదిస్తే కోటీశ్వరుడు కావాలనేది అతని జీవితధ్యేయం. ఆ జీవితధ్యేయాన్ని నెరవేర్చుకోవడానికి భారీ ఎత్తున, పంచరంగుల్లో, ప్రఖ్యాత నటీనటులను వినియోగించి, గొప్ప సెట్టింగులతో, ఊటీ, కాశ్మీర్, స్విట్జర్లాండ్ మొదలైన ప్రదేశాల్లో షూటింగులతో కోటి రూపాయల పైన ఖర్చుతో సినిమా తీశాడు.

చకచకా సాగే అతని అదృష్టచక్రాన్ని ఆ సినిమా మూడు రీళ్లతో కదిలించి, ఆపేసింది.

ఆ సినిమా విడుదలై వారంరోజులుగా ఏ హాలులోనూ ఆడకుండా డబ్బాలన్నీ నిర్మాత అడ్రసుకు భద్రంగా చేరాయి.

కోటికి పడగలెత్తిన కోటేశ్వర్రావు ఆ సినిమాతో కాటికి వెళ్ళవలసి వచ్చింది.

*డబ్బు సంపాదన కొండెక్కినంత కష్టం. దాన్ని పోగొట్టుకోవడం కొండమీదనుంచి కిందికి జారిపడినంత సులభం.*